తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | సోమవారం | 06 - 04 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజిలు : 3

# కేసీఆర్ ఆఫీస్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**బీఆర్ఎస్ యూత్ మోత్కూరు మండల అధ్యక్షుడు కంచర్ల క్రాంతికుమార్**

ప్రజావారధి/మోత్కూరు

గజ్వేల్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆఫీస్‌పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ గూండాలను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ యూత్ మోత్కూరు మండల అధ్యక్షుడు కంచర్ల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నాయకుని కార్యాలయంపై దాడికి ప్రజాస్వామ్యానికి మచ్చ లాంటిదన్నారు. దాడులతో భయపెట్టి ప్రతిపక్షం గొంతు నొక్కాలనుకోవడం అవివేకమన్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలు, నాయకులపై దాడులకు పాల్పడటం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ గూండాగిరితో పాలన చేయాలనుకుంటుందని ఆరోపించారు. ఇంది



రమ్మ రాజ్యం పేరుతో రౌడీ రాజ్యం పాలన సాగిస్తున్నారని, ప్రతిపక్షాన్ని ఎదుర్కొలేక దాడికి పాల్పడటం పిరికిపంద చర్య అన్నారు. చట్టాన్ని, ప్రజా స్వామ్యాన్ని గౌరవించి బీఆర్ఎస్ శ్రేణులు ఓపికతో ఉన్నారని, మా ఓపికను పరీక్షించవద్దన్నారు. మాయమాటలతో పాలన చేస్తున్నారని, ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలు అమలు మాత్రం అమలు చేయడం చేతకాదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ దాడులకు పాల్పడుతుందని, భవిష్యత్‌లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. గజ్వేల్ కేసీఆర్ ఆఫీస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులు దాడికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి



ప్రజావారధి/నకిరేకల్

భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి దేశ ప్రజలకు విశేషమైన సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, హక్కుల కోసం పనిచేశారని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ మాదిగ, నకిరేకల్ మండల ఉపాధ్యక్షుడు చిట్టిపాక అంజయ్య మాదిగ, మండల నాయకులు నకిరేకంటి వెంకటరత్నం మాదిగ, చిట్టిపాక విజయేందర్ మాదిగ, అలయిపాక శ్రవణ్ మాదిగ, ఏర్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావారధి

జనరల్ న్యూస్

సోమవారం

06 - 04 - 2026



# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**ప్రజావారధి/ఆలేరు**

మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొంకూరి కమలాకర్, ప్రధాన కార్యదర్శి వి.మహేష్ మాట్లాడుతూ ప్రముఖ భారత స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక సంస్కర్త,దేశ ఉప ప్రధానమంత్రి “బాపూజీ” గా ప్రసిద్ధి చెందిన ఆయన అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. ఉపప్రధానిగా, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, మామిడాల నర్సింహులు, మామిడాల అంజయ్య, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గంధమల్ల అశోక్, నర్రా రాజు, బొజ్జ రమేష్, పైస ప్రకాష్, వానరాశి నర్సింహులు, గంధమల్ల రవి, జంగా రాములు, తిప్పారపు మల్లేశం, బొంకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నల ఉపాధికి నష్టం కలిగించే

# ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ప్రభుత్వ రంగ సంస్థ టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

**ప్రజావారధి/మోత్కూరు**

టెస్కో టెండర్లను రద్దు చేసి చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు పని కల్పించి (టెస్కో) చేనేత సహకార సంఘం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లకు యూనిఫాం, దుప్పట్లు టెండర్ల ద్వారా సరఫరా చేస్తుందని, ప్రభుత్వం టెండర్లను రద్దు చేయకుండా ఆ విధానాన్నే కొనసాగించాలన్నారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలో విద్యార్థుల యూనిఫామ్‌తో పాటు దుప్పట్ల తయారీ బాధ్యతను చేనేత సహకార సంఘాల ద్వారా (టెస్కో) రాష్ట్ర చేనేత సహకార సంఘం నిర్వహిస్తుందని, 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల యూనిఫాం తయారీకి టెస్కోకు



ఇచ్చిన టెండర్‌ను రద్దు చేసి ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న విద్యాశాఖతో పాటు వివిధ సంక్షేమ శాఖల నుండి వచ్చే ఆర్డర్లు కూడా నిలిపివేయడంతో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలు ప్రభుత్వ ఆదరణ కరువై ఇప్పటికే పని కల్పించలేక సంఘాలు, పనులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతుండగా ప్రభుత్వం ఆర్డర్లు నిలిపి వేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేట్ సంస్థలకు టెండర్ రద్దు చేసి, ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని, వివిధ శాఖల నుండి వచ్చే ఆర్డర్లను చేనేత సహకార సంఘాలకు అప్పగించి సంఘాల అభివృద్ధితో పాటు కార్మికులు ఉపాధి కోల్పోకుండా చూడాలని కోరారు.



## గజ్వేల్‌లో కేసీఆర్ ఆఫీస్‌పై దాడి..

# కాంగ్రెస్ గూండాగిరికి నిదర్శనం

### బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బలవంతుల అశోక్

**ప్రజావారధి/ఆలేరు**

గజ్వేల్‌లో కేసీఆర్ ఆఫీస్‌పై దాడి కాంగ్రెస్ గూండాగిరికి నిదర్శనమని, ప్రజలకు చేసిందేమీ లేక చెప్పుకోలేక ప్రతిపక్షంపై కాంగ్రెస్ అసహనంతోనే దాడికి పాల్పడిందని బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ నాయకులు బలవంతుల అశోక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ఆఫీస్‌పై కాంగ్రెస్ గూండాలు దౌర్జన్యంగా దాడికి పాల్పడ్డారని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు పదేళ్ల సీఎంగా రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, కాళేశ్వరంతో రైతుల సాగునీటి కష్టాలు తీర్చారని, ప్రజల హృదయాల్లో నిలిచిన కేసీఆర్ ఆఫీస్‌పై దాడికి పాల్పడటం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు తెరలేపిందని, రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై దాడికి పాల్పడటమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్టేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**ప్రజావారధి/మోత్కూరు**

స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు కట్ట చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్‌నాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదరి గజ్జి మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్ కొండ శోభసోమల్లు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు బయ్యని పిచ్చయ్య, పురుగుల మల్లయ్య, నల్ల ప్రభాకర్, బత్తిని తిరుమలేష్, కోక భిక్షం, చాల్లేటి నరేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, అన్నందాసు విద్యాసాగర్, గుంటి దేవా, చేతరాశి వెంకన్న, జంగ సతీష్, కల్వల శోభన్, చెడిపల్లి రఘుపతి, జిట్ట సాయికుమార్, దాసరి నవీన్ కుమార్, పొన్నెబోయిన మత్స్యగిరి, బందెల శ్రీను, అన్నందాసు మత్స్యగిరి, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్, దాసరి నరేష్, గజ్జెల్లి మల్లికార్జున్, దాసరి ఎలెందర్ తదితరులు పాల్గొన్నారు.